ప్రకాశం జిల్లా                                                                                                        తేది:18.10.2024

జిల్లా జైలును సందర్శించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపీయస్ గారు

కారాగార ఆవరణములు, ముద్దాయిల బ్యారక్ లు, జైలు హాస్పిటల్ తదితర ప్రదేశాల పరిశీలన... జైలు భద్రతపై జైలు అధికారులకు పలు సూచనలు తెలియచేసిన జిల్లా ఎస్పీ గారు

ఖైదీలు జైలు జీవితాన్ని ఒక గుణపాఠంలా తీసుకొని పరివర్తనతో మంచి భవిష్యత్తు వైపు సాగాలి:జిల్లా ఎస్పీ గారు.

జిల్లా కారాగారము యొక్క భద్రత దృష్ట్యా శుక్రవారం జిల్లా ఎస్పీ గారు ఒంగోలులోని జిల్లా జైలును సందర్శించారు. అంతర్గత భద్రతపై జైలు అధికారులకు మరియు సెక్యూరిటీ రివ్యూ కమిటీ అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు.

జిల్లా ఎస్పీ గారు జిల్లా కారాగారం పరిసరాలను, ఖైదీల గదులు మరియు తదితర అన్ని ప్రదేశాలను తిరిగి పరిశీలించారు. జైలులో ఉన్న ఆడ మరియు మగ ఖైదీలతో మాట్లాడి వారి యొక్క నేర వివరాలు మరియు స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. జైలులో వారికి కల్పిస్తున్న మౌళిక వసతులు ,సమస్యలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఖైదీలతో మాట్లాడుతూ ఒక వ్యక్తి గతంలో క్షణికావేశంలో నేరము చేసి జైలు జీవితాన్ని గడుపుతున్నప్పటికీ తప్పులను సరిద్దిదుకోవాలని, వారి జీవితాన్ని మంచిగా మలుచుకోవడం వారి చేతుల్లోనే ఉందని, జైలు జీవితాన్ని ఒక గుణపాఠంలా తీసుకొని సమాజంలో గౌరవంగా మంచి వ్యక్తులుగా పరివర్తన చెందాలని, జైలు నుండి విడుదల అయ్యాక మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు.

అంతర్గత భద్రతపై జైలు సెక్యూరిటీ కమిటీ వారితో మాట్లాడుతూ ఖైదీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, భద్రత లోపాలు లేకుండా చూసుకోవాలని, ఎలాంటి భద్రతా సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకొనిరావాలని ఎస్పీ గారు సూచించారు. జైలు అంతర్గత భద్రతపై, ఖైదీలలో పరివర్తన కోసం తీసుకోవలసిన మంచి చర్యలపై జైలు అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు. జైలు పరిసరాలు పరిశుభ్రంగా మరియు ఆహ్లాదకరంగా ఉన్నాయని జిల్లా ఎస్పీ గారు సంతృప్తి వ్యక్తం చేసారు.

జిల్లా ఎస్పీ గారి వెంట జైలు సూపరింటెండెంట్ పి. వరుణా రెడ్డి, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘువేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, జిల్లా జైలర్ రమేష్, శ్రీనివాసరావు మరియు కారాగార వైద్యాధికారి డా॥యస్.వి.యస్.బ్రహ్మతేజ మరియు తదితరులు ఉన్నారు.






